శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## గర్భిణీలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయాలి

**నెల్లూరు జూలై 12, ప్రభాతవార్త-వైద్యం** గర్భిణీలు, ఐదేళ్ళలోపు పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎం పెంచలయ్య వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పెంచలయ్య అధ్యక్షతన జిల్లాలోని వైద్యాధికారులకు ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ 5.0పై జిల్లా స్థాయి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ మీజిల్స్, రూబెల్లా ( ఎంఆర్) వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలనే ధ్యేయంతో పనిచేయాలని వైద్యాధికారులకు పెంచలయ్య సూచించారు. పక్కాగా సర్వే చేసి ఐఎంఐ మొదటి విడత ఆగస్టు 12 తారీఖు, రెండవ విడత సెప్టెంబర్ 16, మూడో విడత అక్టోబర్ 14 వరకు నిర్వహించుటకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఈనెల 14న జరగనున్న ఆరోగ్యమేళాల్లో హెపటైటిస్, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. వైద్యాధికారులకు ఐఎంఐ 5. 0పై డాక్టర్ భవాని, ఎస్ఎంఓ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రిజిత, డిఎల్ఏఓ డాక్టర్ దయాకర్, నోడల్ ఆఫీసర్ ఏఫ్‌పిసీ బి శ్రీనివాసరావు, డెమో, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరం



**ముత్తుకూరు, జూలై12, ప్రభాతవార్త** విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని ఆదాని కృష్ణపట్నం పోర్టు సెక్యూరిటీ హెడ్ వెకంటేష్ భాస్కరన్ తెలిపారు. బుధవారం ఉదయం కృష్ణపట్నం ఉన్నత పాఠశాలలో ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఉండేందుకు ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులకు వాలీబాల్, కోకో, చెస్, క్యారమ్స్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. అలాగే ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు చెస్ బోర్డులు, బాడ్మెంటన్‌కు సంబంధించిన క్రీడాసామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో ఆదాని ఫౌండేషన్ హెడ్. రాజేష్ రంజన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సరళ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారిత కేంద్రంను సందర్శించిన జడ్పీచైర్‌పర్సన్

**నెల్లూరు అర్బన్, జూలై 12, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి నెల్లూరు గాంధీ నగర్‌లోని నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారిత కేంద్రంను బుధవారం సందర్శించారు. అక్కడ ఇస్తున్న శిక్షణా కార్యక్రమాల గురించి జిల్లా మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. పలు అభివృద్ధి పనులకు జడ్పీచైర్‌పర్సన్ ఆదేశించారు.

## ఐసీడీఎస్ పీడీగా హేనాసుజన



**నెల్లూరు టౌన్, జూలై 12, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఐసీడీఎస్ పీడీగా హేనాసుజనను నియమిస్తూ ఉత్తర్వులు జారీఅయ్యాయి. ప్రస్తుతం ఇందుకూరుపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓగా ఉన్నారు. ప్రస్తుతం కావలి సీడీపీఓ సౌజన్య పీడీగా ఉన్నారు. ఇందుకూరుపేట సీడీపీఓ హేనాసుజనకు పీడీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు.

## ప్రజా విశ్వాసం పొందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**ఇందుకూరుపేట, జూలై 12, ప్రభాతవార్త** ప్రజా విశ్వాసం చూరగొన్న ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజానీకం మన్ననలను పొందారని కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొమరిక గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వంచేయని విధంగా అమలు చేస్తున్నారని వివరించారు. దళారీ వ్యవస్థ లేకుండా లబ్దిదారులకు నేరుగా వారి వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. 2024 ఎన్నికల్లో తిరిగి వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, స్థానిక సర్పంచ్ వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకారంలో నాగవరపమ్మ



**కోవూరు జూలై 12 ప్రభాతవార్త :** కోవూరులోని గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో ఆషాడ మాస బుధవారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు శాకాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఒగ్గు హరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ స్వామి తదితరులు ఉన్నారు.

## తొలి రోజు 96 మంది పాఠశాలలో చేరిక



**కోవూరు జూలై 12 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో బడి ఈడు కలిగి బడి బయట ఉన్న పిల్లలను 356 మందిని గుర్తించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. ఈ మేరకు కోవూరు మండలంలో బుధవారం అన్ని ప్రాంతాల్లో బృందాలుగా ఏర్పడి బడి ఈడు కలిగి బడి బయట ఉన్న పిల్లల తల్లిదండ్రులతో ఎంపీడీవో శ్రీహరి పర్యవేక్షణలో సీఆర్‌పీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారన్నారు. ప్రతి బుధవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, బుధవారం 96 మంది బడి ఈడు కలిగిన పిల్లలను సంబంధిత గ్రామాల్లోని పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## ప్రేమజంటకు కౌన్సిలింగ్

**చేజర్ల, జులై12ప్రభాతవార్త:** ఇంటి నుండి పారిపోయి వచ్చి తమకు పెళ్ళి చేయాలంటూ పోలీసులను ఆశ్రయించిన ఓ ప్రేమ జంటకు చేజర్ల ఎస్ఐ మరిడినాయుడు కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పచెప్పిన ఉదంతం బుధవారం జరిగింది. దగదర్తికి చెందిన ఓ యువకుడు తాను ప్రేమించిన ఓ యువతిని వెంట బెట్టుకొని చేజర్ల మండలంలోని పుట్టుపల్లిలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వచ్చారు. అక్కడి నుండి చేజర్ల పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి తాము ప్రేమించుకున్నామని వివాహం చేయాలని ఎస్ఐని కోరగా వారి వయసును అడిగి తెలుసుకున్న ఎస్ఐ మరిడినాయుడు బాలిక మైనర్‌కావడంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి బాలిక తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. బాలిక మైనర్ కావడం వలన వారికి పెళ్ళి చేయడం వీలుకాదని వివాహ వయసు వచ్చేంతవరకు చదువుకోవాలని ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు.

# విద్యతోనే పేదరిక నిర్మూలన

**బుచ్చి జులై 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 1 వతరగతి నుండి 12 వ తరగతి వరకు బిడ్డలందరు పాఠశాలలకు వెళ్లాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని చెప్పారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలన్ని ఎంతో సుందరంగా తయారు అయ్యాయని, జగనన్న గోరుముద్ద కూడా అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు బుక్స్, బా గ్స్, షూస్ అని అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి తల్లిదండ్రి బిడ్డల్ని బాగా చదివించాలని అన్నారు.



వాలింటర్లందరు ఇంటింటికి తిరిగి పిల్లలందరు పాఠశాలలో ఉన్నారా లేదా అని పరిశీలించి ప్రతి బిడ్డ పాఠశాలకు వెళ్లే విధంగా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నూరుశాతం పిల్లలు బడిలో ఉండాలి అన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. బడిఈడు పిల్లలందరు బడిలో ఉండే విధంగా చూడాలని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యహ్న బోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాకాధికారి గంగాభవానీ, ఎంఇఒ దిలీప్‌కుమార్, ఎంపిడిఒ పెంచలశ్యామ్, తహసిలా ్లరు సుధీర్, సర్పంచ్ లఘుంతోటి బాగ్యలక్ష్మీ, హెచ్ఎంలు ఫణేంద్ర, సచివాలయ సెక్రటరీశ్యామ్, హెచ్ఎం రాజ్యలక్ష్మీ సిబ్బంది ఉన్నారు.

## యాచకులకు సంక్షేమాలు అందించే అవకాశాలను పరిశీలించండి

**నెల్లూరు కార్పొరేషన్, జూలై 12, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను పొందేందుకు అవసరమైన ధృవీకరణ పత్రాలను నగరంలోని యాచకులకు అందించి వారి సంక్షేమానికి కృషి చేయాలని కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా 45వ డివిజన్ పొగతోట తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమీషనర్ బుధవారం ఉదయం పర్యవేక్షించారు. స్థానిక సాయిబాబా మందిరం ప్రాంగణంలో యాచిస్తున్న వారిని గమణించిన కమీషనర్ వారితో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి అర్హులైన వారికి అందించాల్సిన పెన్షన్, ఉచిత గృహాలు వంటి సదుపాయాల కోసం అవసరమైన ఆధార్, ఓటర్, రేషన్ కార్డు వంటి



పత్రాలను మంజూరు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. విద్యుతన శాఖ వారు తొలగిస్తున్న భారీ చెట్ల కొమ్మలను స్థానిక ప్రదేశాల్లోనే వదిలేస్తున్నారని, ఆ శాఖ వారితో మాట్లాడి పరిశుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని వీధుల్లో చెత్తను రోడ్లపై వేయడాన్ని గమణించిన కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలను శుభ్రం చేసి అక్కడ వ్యర్థాలు వేయకుండా సమీప ప్రజలకు అవగాహన పెంచాలని కమీషనర్ శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రైన్లు కాలువల్లో పూడికతీత పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, సిల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి నేతాజీ సుబ్బారెడ్డి, సూపర్‌వైజర్లు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ మంజూరు

**నెల్లూరు కార్పొరేషన్, జూలై 12, ప్రభాతవార్త** జిల్లాలో ప్రభుత్వ నిబందనలు మేరకు అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అధ్యక్షతన బుధవారం జరిగిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుందని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరక్టర్ తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కలెక్టర్ వారి ఛాంబర్‌లో జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మీడియా అక్రిడిటేషన్ కమిటీ రెండో సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నిబంధనల ప్రకారం అన్ని డాక్యుమెంట్లు సమర్పించిన చిన్న, పెద్ద పత్రికలు,



పిరియాడికల్స్, కేబుల్ ఛానెళ్లకు అర్హత మేరకు అక్రిడిటేషన్లు కమిటీ మంజూరు చేసిందన్నారు. తొలుత జిల్లాలో అక్రిడిటేషన్లు మంజూరుకు చేపట్టిన చర్యలను, వివిధ పత్రికలకు మంజూరు చేయాల్సిన జాబితాను, వివరాలను కలెక్టర్‌కు కమిటీ సభ్యులకు జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి వివరించారు. అక్రిడిటేషన్‌లు పొందిన జర్నలిస్టులు హెల్త్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మస్తాన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, కెమెరామెన్ మాల్యాద్రి, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా కార్మిక శాఖాధికారి వెంకటేశ్వరరావు, ఆర్టీసీ ఆర్ఎం శేషయ్య, హౌసింగ్ పీడీ నాగరాజు, ఏఈఐఈ కిషోర్, పీఆర్వోలు రమేష్, రవీంద్ర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ నిర్మాణాలను పరిశీలించిన మేయర్

**నెల్లూరు కార్పొరేషన్, జూలై 12, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కమాండన కంట్రోల్ సెంటర్‌ను మేయర్ స్రవంతి జయవర్ధన్ బుధవారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ నూతన కమాండ్‌కంట్రోల్ సెంటర్ ఏర్పాటుతో నగర వ్యాప్తంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించడం సాధ్యమవుతుందని, పారిశుధ్య నిర్వహణ పనులను నిరంతరం కమాండ్‌కంట్రోల్ సెంటర్ నుంచే పర్యవేక్షించే సాంకేతికతను సెంటర్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నగర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణతో పాటు, నగర పాలక సంస్థ అన్ని విభాగాల సమీక్ష సమావేశాలు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్, ప్రకృతి విపత్తు నిర్వహణ కేంద్రం సేవలు, స్పందన పరిష్కార వేదిక, నగర పాలక సంస్థ సమగ్ర సమాచార విభాగం వంటి వివిధ విధులను నిర్వహించనున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిఎం దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు

### -పోలీసులు, జనసేన నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం

**నెల్లూరు, జులై12 ప్రభాతవార్త-విద్య** తమ అధినేత పవన్‌కళ్యాణ్ చేసిన వాఖ్యలను వక్రీకరించి వైకాపా నాయకులు రాష్ట్రవ్యాప్తంగా బుదరచల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఇందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్యం పోస్తున్నారని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని స్థానిక విఆర్‌సి సెంటర్‌లో ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మ ధగ్దం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పూనుకోగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, జనసేన నాయకులకు తీవ్ర వాగా ్వదం చోటుచేసుకుంది. పోలీసులు జనసేన కార్యకర్తల చేత్తుల్లో ఉన్న సుమారు 6కుపైగా ముఖ్యమంత్రి దిష్టిబోమ్మలను స్వాదీనం చేసుకున్నారు. ఇందుకు నిరసగా జసనేన నాయకులు స్థానిక విఆర్‌సి సెంటర్‌లో ధర్నాందోళన నిర్వహించారు. పవన్‌చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అంబేత్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జగన్ ప్రభుత్వంలో అరాచకాలపై



నినదించారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు తమ అధినేత పవన్‌కళ్యాణ్ కేవలం తప్పుడు పనులు చేస్తున వాలంటీర్లును ఉద్దేశించి అన్న మాటలను ముఖ్యమంత్రి జగన్ అందరూ వాలంటీర్లకు ఆపాదిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళణలను చేయిస్తూ వారిని రెచ్చగోడుతున్నారని ఆరోపించారు. తమ అధినేతపై తప్పుడు అరోపణలు చేసే సహించబోమని హెచ్చరించారు. దీనిని నిరసగా తాము ఆందోళణ చేపడితే పోలీసులు తమను అడ్డుకోవటం అప్రజా స్వామికమని ధ్వజమెత్తారు. స్వతంత్ర భారత దేశంలో డాక్టర్ బిఆర్ అంబేత్కర్ ఇచ్చి న స్వాతంత్రం ద్వారా ప్రతి వ్యక్తికి మాట్లాడే సే ్వచ్ఛఉందని, కానీ ఆంధ్రాలో మాత్రం ఈ స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. పోలీసులను వినియోగించి ప్రభుత్వం చేసే అన్యాయానలు ఎదిరించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ వారిపై కక్ష్యపూరిచ చర్యలకు పాల్పడుతన్నారన్నారు. రాజకీయ లబ్ధికోసం, ప్యాకేజీకోసం తమ నేత ఆరాటపడే వారు కాదని, విలాసవంతమైన జీవితాన్ని ఒదులుకుని నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. వాలంటీర్ల వ్యవస ్థ గురి ంచి తమ నాయకులు మాట్లాడిన ప్రతి మాటా అక్షర సత్యమన్నారు. కేవలం 5000 జీతంతో యువతతో వెట్టి చాకిరి చేయించటం సరైన పద్దతి కాదన్నారు. వైకాపా పార్టీ ప్రచారానికి వచ్చే కూలీలకు కూడా పూటకి రూ.300 ఇస్తున్నారని, వాలంటీర్లకు మాత్రం రోజుకు 150 మాత్రమే అందుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. వాలంటీర్లను పర్మినెంట్ చేస్తారని ఆశతో బ్రతుకుతున్నారని, అవి ఎట్టి పరిస్థితుల్లో జరగవన్నారు. కోర్టు ్టలుకూడి ఇప్పటికే ప్రభుత్వానికి మెట్టికాయలువేశాయని, వాలంటీర్లకు ప్రజల వ్యక్తిగత దృవపత్రానలుఇవ్వటం సరికాదన్నారు. ఇప్పటికైనా వాలంటీర్లు మేలుకోవాలని, వైకాపా ప్రభుత్వం కేవలం 5000వేలతో యువతతో చేయిస్తున్న వెట్టి చాకిరి గురి ంచి అర్ధంచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళా రీజనల్ కోఆర్డినేటర్ కోలా విజయలక్ష్మీ, రేణుక, హైమావతి, ఉమాదేవి, కృష్ణవేణి, జనసేన జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, నాయకులు హేమచంద్ర యాదవ్, ఖలీల్, వర్షం, సాయి, కాసిఫ్, మౌనేష్, శరవణ, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా జగనన్న సురక్ష సర్వే



**సైదాపురం జులై 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష సర్వే కార్యక్రమం మండలంలో పకబ్బందిగా నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. మండ పరిధిలోని కొమ్మిపాడు గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష సర్వే కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు.ఆయన వెంట ఎంఇఒ దయాకర్‌రావు, పంచాయితీకార్యదర్శి చైతన య,నారాయణరెడ్డి,తదితరులున్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేయాలి




**కావలి, జులై 12 ప్రభాతవార్త:** ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఎస్ఎఫ్ఐ విద్యార్థులు దుయ్యబట్టారు. విద్యార్థుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కావలి జాతీయ రహదారిపై ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించారు. మానవహారంలా విద్యార్థులు రోడ్డుపై కూర్చొని ట్రాఫిక్‌ను స్తంభింపజేశారు. కసాయి వీధిలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయం నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు యం.శ్రీహర్ష, పి.శ్రీనివాసులు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు బయటకు మార్కెట్‌లోకి వెళ్లి పాఠ్యపుస్తకాలు కొనాలని చెప్పడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా వున్న అధ్యాపక పోస్టులను, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కళాశాలలోనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ హాస్టల్స్‌లో మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి అందజేయాలన్నారు. నాడు-నేడు పనులను పూర్తి చేయాలన్నారు. హాస్టల్స్ ప్రారంభమై ఇప్పటికి 30 రోజులు కావస్తున్న హాస్టల్ విద్యార్థులకు రావాల్సిన దుప్పట్లు, ట్రంకు పెట్టెలు తదితర వస్తువులు ఇంతవరకు అందకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాస్టల్స్‌లో మెరుగైన వసతులు,సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి సూర్య, కావలి అధ్యక్షులు అజయ్, ఉపాధ్యక్షులు ఉదయ్, రాకేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేత పవన్‌కళ్యాణ్‌ను దమ్ముంటే 'టచ్ చేయండి' పరిణామాలు చూస్తారు




**కావలి,జులై 12 ప్రభాతవార్త:** జనసేన పార్టీ నేత పవన్‌కళ్యాణ్‌ని తాకితే ఎటువంటి పరిణామాలు ఏ విధంగా వుంటాయో చవిచూడవచ్చునని జనసేన పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. పవన్‌కళ్యాణ్ కావలికి వస్తే అదిచేస్తాం, ఇది చేస్తామని వైసిపి నేతలు హెచ్చరికలు చేయడాన్ని సవాల్ చేస్తున్నామన్నారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం జనసేన కావలి పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్, అధికార ప్రతినిధి మన్నేపల్లి రిషికేష్, సీనియర్ నాయకుడు రఘువర్మలు పాల్గొని మాట్లాడారు. మా నాయకుడు పవన్‌కళ్యాణ్‌ని, ఆయన కుటుంబాన్ని విమర్శించే స్థాయి వైసిపి నేతలకు లేదన్నారు. సచివాలయ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించడంతో హ్యూమన్ ట్రాకింగ్ జరుగుతుందని పవన్‌కళ్యాణ్ మాట్లాడారే తప్ప సచివాలయ వాలంటీర్లపై ఆయన విమర్శలు చేయలేదని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా వైసిపి నేతలు పథకం ప్రకారం వాలంటీర్లను రెచ్చగొట్టి పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మల్ని తగులబెట్టించడం అత్యంత దారుణమన్నారు. జనసేనను చూస్తే వైసిపికి భయంపట్టుకుందన్నారు. కావలిలో కూడా దిష్టిబొమ్మల్ని దగ్ధం చేయిస్తున్నారన్నారు. అభివృద్ధి చేయలేని ప్రతాప్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తే బాగుంటుందన్నారు. పవన్‌కళ్యాణ్ రూపొందించిన మేనిఫెస్టోను ఈ వాలంటీర్లు క్షుణ్ణంగా చదివితే ఆయన గొప్పతనం అర్థమవుతుందన్నారు. ఈ రాష్ట్రంలో మహిళలపై హత్యలు, కిడ్నాప్‌లు, దాడులు జరుగుతుంటే మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ బయటకు వచ్చి నోరువిప్పదని ఎద్దేవ చేశారు. ఆమె వీటిపై ఇప్పటి వరకు స్పందించలేదన్నారు. పవన్‌కళ్యాణ్ ఏదో అన్నాడంటూ ఆమె విమర్శలు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. పవన్‌కళ్యాణ్ భార్యను, బిడ్డను విమర్శిస్తే తప్పులేదంట...భారతిరెడ్డిని విమర్శిస్తే వైసిపి నేతలు గందరగోళం చేయడం ఏమిటని ప్రశ్నించారు. వాలంటీర్ వ్యవస్థలోని లోపాల్ని తమ నాయకుడు పవన్‌కళ్యాణ్ ఎత్తిచూపించారన్నారు. వాలంటీర్లను ఆయన తప్పుపట్టలేదన్నారు. వైసిపి నేతలు ఈ వివరాలు సేకరించి అప్‌లోడ్ చేయడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని పవన్‌కళ్యాణ్ అన్నారే తప్ప వాలంటీర్లను ఏమి అనలేదన్నారు. ఇదేదో పెద్ద తప్పు అయినట్లు పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను వాలంటీర్ల చేత దగ్ధం చేయించడం దుర్మార్గమన్నారు. మహిళా చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ చర్యల్ని తీవ్రంగా ఖండించారు. వైసిపి నేతలు ఇప్పటికైనా నోరు అదుపు చేసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. తక్కువ జీతానికి ఈ వాలంటీర్లు విధులను నిర్వహిస్తున్నారని తాము అధికారంలోకి వస్తే ఉన్నత స్థాయి విద్యావంతులకు పది లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని పవన్‌కళ్యాణ్ చెప్పడం జరిగిందన్నారు. వాలంటీర్లకు మంచి భవిష్యత్ వుండాలంటే తమ పార్టీకే ఓట్లు వేయాలన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నేతలు తిరుమలశెట్టి సుధీర్, జి.వెంకయ్య, గాదంశెట్టి రవికుమార్, గాదే నాగార్జున, సాదనాల మణికంఠ, చంటి, మస్తాన్, శరణ్, లక్ష్మణ్, ప్రవీణ్, రామకృష్ణ, మందా శ్రీను, ప్రసాదరావు, తోట వంశీ, కమలేష్, వేణుగోపాల్, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం



**వింజమూరు,జులై12ప్రభాతవార్త:** వింజమూరు మండల విద్యాశాఖ అధికారులు, సిబ్బందితో బుధవారం ఎంపిడిఒ రాజేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జి.వి.కె సర్వే , పిల్లల బయోమెట్రిక్ నమోదు, బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం ,జిఇఆర్ సర్వే చేయడం, ప్రభుత్వ పథకాలను నిరంతరం పర్యవేక్షించడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ వై.మౌనిక, సిఆర్‌పిలు ఎస్.కె.జలీల్, హజరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలి



**సైదాపురం జులై 12 ప్రభాతవార్త:** బడిఈడు పిల్లల్ని గుర్తించి మరలా బడిలో చేర్పించేందుకు మండల పరిధిలోని రామసాగరం పంచాయితీ పరిధిలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు బుధవారం ఆగ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధిక, విఆర్ఒ సుబ్బయ్య, అంగన్‌వాడీ టీచర్లు శ్యామలా, దేవసేన,మహాలక్ష్మీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్ళు జగనన్న లక్ష్యం



**వింజమూరు,జులై12ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ జగనన్న కాలనీలను నిర్మించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్ఆర్‌సిపి మాజీ కన్వీనర్ గువ్వల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీకాలనీ సమీపంలో నూతనంగా అర్హులైన పేదలకు ఇచ్చిన నివేశ స్థలాల్లో నవరత్నాలు అమలులో భాగంగా ఏర్పాటు కానున్న జగనన్న ఇళ్ళనిర్మాణాలకు గువ్వల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య లు హాజరయ్యారు. జగనన్న ఇళ్ళనిర్మాణాలకు శంఖుస్థాపన చేశారు. అర్చకులతో ఆచార్యసాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి అట్టహాసంగా భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ యువ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో భాగంగా వైసిపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కొనియాడారు. పేదలందరికి ఇంటినివేశన స్థలాలు అందించడం భాగంగా స్థల సేకరణకు ఒక్కో లబ్ధిదారునికి 65వేల రూపాయలు, లే అవుట్లలో మౌళిక సదుపాయాల ఏర్పాటుకు 60వేల రూపాయలను ప్రభుత్వం ఖర్చుచేసి ఒక్కో నిర్మాణానికి 1.80లక్షల రూపాయలను అందిస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. జగనన్న కాలనీల ఏర్పాటుకు మూడు రకాల నిర్మాణ పద్ధతులను అనుసరిస్తుందన్నారు. ప్రభుత్వంఇచ్చిన నమూనా ప్రకారం ఇళ్ళు నిర్మించుకునేందుకు అవసరమైన నాణ్యమైన సామాగ్రిని ప్రభుత్వమే సరఫరా చేసి పనిచేసేందుకు కూలీలకు నగదు ఇస్తుందన్నారు. లబ్ధిదారులే ఇళ్ళు నిర్మించుకోవచ్చన్నారు. మరో పద్ధతిలో ఇంటి నిర్మాణానికి అవసరమైన నిర్మాణ సామాగ్రిని లబ్ధిదారులు తెచ్చుకుంటే దశల వారీగా నిర్మాణ పురోగతిని బట్టి నగదును అందజేస్తుందన్నారు. లబ్ధిదారులు తాము కట్టుకోలేమని చెబితే ఆ బాధ్యత అంతా ప్రభుత్వమే తీసుకొని ప్రభుత్వ నమూనా ప్రకారం కట్టిస్తుందన్నారు. ప్రస్తుతం జిబికెఆర్ ఎస్టీకాలనీ సమీపంలో చేపడుతున్న గృహనిర్మాణాలు ప్రభుత్వమే నిర్దేశించిన కాంట్రాక్టర్ల ద్వారా నిర్మాణాలు జరుగుతాయన్నారు. లబ్ధిదారులు దగ్గరుండి నాణ్యతాప్రమాణాలకు లోటు లేకుండా ఇంటిని కట్టించుకోవాలన్నారు. ప్రస్తుతం ఉదయగిరి నియోజకవర్గంలో ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతంగా జరుగుతాయన్నారు. గతంలో జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకొని నేడు మాజీ ఎంపి రాజమోహన్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డిలు అవకతవకలు జరగకుండా స్పష్టమైన ఆదేశాలిచ్చారన్నారు. పార్టీకి చెడ్డపేరు తె చ్చేవారిని ఉపేక్షించేది లేదన్నారు . కమీషన్లకు, దందాలకు ఇక చెక్ పెట్టినట్టే నన్నారు. రానున్న 2024ఎన్నికల్లో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలుపుకోసం నేతలు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, వైసిపి మండల ప్రచార కార్యదర్శి అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, నాయకులు నీలం సంజీవరెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, మద్దూరి బాలకృష్ణారెడ్డి, ఆనంగి రాజేష్, నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్ నర్సింహారెడ్డి, సోషల్‌మీడియా మండల నాయకులు లెక్కల సుధాకర్‌రెడ్డి, రాయుడు, అంకోజమ్మ, జిలానీ,

## పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు నిరసనగా వాలంటీర్ల ధర్నా




**కలిగిరి, జూలై12, ప్రభాతవార్త;** జనసేన అధినేత పవన్ కల్యాణ్ వాలెంటీర్లపై చేసిన అనుచిత వ్యాక్యలకు నిరసనగా బుదవారం వాలెంటీర్లు మండల కేంద్రమైన కలిగిరి పురవీదుల్లో దర్నా నిర్వహించి ర్యాలీ చేపట్లారు అనంతరం కలిగిరి మండల తాసిల్దారు కార్యాలయం సమీపంలోని రోడ్డుపై మానవ హారం నిర్వహించి తమ నిసనను తెలియ జేశారు.అనంతరం కలిగిరి సచివాలయ సమీపాన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి తమ బాదలు చెప్పుకున్నారు. ఈసందర్భంగా వాలెంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వం మీద ఉన్న నమ్మకంతో వారు ఇచ్చే గౌరవ వేతనంతోనే ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వ పథకాలు సకాలంలో ప్రజలకు చేరవేస్తున్నా మన్నారు. ఈ సమయంలో ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని గౌరవ ప్రదమైన వృత్తిలో ప్రజలకు సేవచేస్తున్నామనే తృప్తితో వాలెంటీర్లు ముందుకు పోతున్నామన్నారు.ఈ విషయంలో ఎక్కడా తాము తలవంచే పనిచేయలేదని ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేవిదంగా చిత్తసుద్దితో ప్రజలకు శేవచేస్తున్నామన్నారు.కరోనా సమయంలో సైతం సొంతవారే పక్కన ఉండి పట్టించుకోనివారినికూడా తాము అన్ని తామై చేశామన్నారు. అయినా తోటివారికి సాయపడామనే తృప్తితో ముందుకు పోతున్నామన్నారు. అలాంటి తమపైనే జనసేన అద్యక్షులు పవన్‌కల్యాణ్ చేసిన అనుచిత వ్యాక్యలు తమ మనోబావాలని గాయ పరిచాయన్నారు. నిస్వార్ధంతో పనిచేసే మాపైనే నిందలు వేయడం పవనన కల్యాన్కుఏ దక్కుతుందన్నారు. పవన్‌కల్యాణ్ మాట్లాడిన మాటలను తక్షణమే వెనక్కు తీసుకోవాలని,వాలెంటీర్లకు తక్షనమే క్షమాపణలు చెప్పాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వాలెంటీర్లకు అండగా నిలబడడం విశేషం.

## డ్రాపవుట్లు లేకుండా చేయడమే లక్ష్యం



**చేజర్ల, జులై12ప్రభాతవార్త:** బడి ఈడుకలిగిన పిల్లలందరూ తప్పనిసరిగా బడిలో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈమేరకు బుధవార ం జిఇఆర్ యాప్‌ప్రకారం డ్రాపవుట్లను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లు డ్రాపవుట్లను పాఠశాలలో చేర్పించే పనిలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా లుంబినీ విద్యాలయంలో సిస్టం డ్రాపవుట్స్ 50కిపైగా ఉండడంతో వారందరిని తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించి ఆన్‌లైన్ నమోదులను అప్‌డేట్ చేయాలని ఎంపిడిఒ కరిముల్లా, ఎంఇఒ-2 దామెనబోయిన చినమస్తానయ్యలు లుంబినీ విద్యాలయంలోని సిబ్బందికి, పాఠశాల యాజమాన్యానికి సూచించారు. కొంతమంది విద్యార్థులకు కౌన్సిలింగ్ కూడా చేశారు. బడిఈడు కలిగిన విద్యార్థులు బడిబయట ఉండడానికి వీలు లేదని విద్యాహక్కు చట్టం సూచిస్తుందని , ప్రభుత్వం ప్రస్తుతం విద్యాభివృద్ధికోసం ఎన్నో మంచి పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. బడి ఈడు కలిగిన ప్రతి విద్యార్థిని పాఠశాలలో చేర్పించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ నడుం భిగించి ముందుకు రావాలని ఎంపిడిఒ కరిముల్లా, ఎంఇఒ-2 డిసి మస్తానయ్యలు కోరారు .

## ఎపియుటిఎఫ్ సభ్యనమోదు



**బుచ్చి జులై 12 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఎపియుటిఎఫ్ బుచ్చి మండలశాఖ సభత్వ నమోదు ను ప్రారంభించింది.నాయకులు పలు పాఠశాలలు తిరిగి ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయించినట్లు వారు తెలిపారు.పలువురు ఉపాధ్యాయులు యుటిఎఫ్‌ని ఆదరిస్తున్నారని యుటిఎఫ్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వివి శేషులు, జిల్లా అధ్యక్షులు వి శ్రావణ్‌కుమార్, జిల్లా కుటుంబసంక్షేమ సంఘం డైరెక్టర్ టి గోపాలకృష్ణా మూర్తి, మండల ప్రధానకార్యదర్శి ఎస్ హజరత్‌బాబు, జి ప్రసాద్,వి వేణు, పి రమణారెడ్డి, ఎం.వి రమేష్‌బాబు, ఎ శ్రీనయ్య,ఎస్‌కె ఖాజారసూల్. బి ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.మొదటి రోజే ఉపాధ్యాయులు మంచి ఆదరణ చూపించారని యుటిఎఫ్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

## చర్చి నిర్మాణానికి ఆర్థికసహాయం



**ఉదయగిరి జులై 12 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని నేలటూరు గ్రామంలో నూతనంగా నేర్మిస్తున్న బెతెల్‌హాం చర్చి నిర్మాణానికి జిఎంకె ట్రస్టు అధినేత ఉదయగిరి మండల ఉపాధ్యక్షులు గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి 20 వేల రూపాయాలు విరాళం ప్రకటించారు. విరాళనగదును తమ ట్రస్టు ప్రతినిదులైన బి వెంకటేశ్వర్లు,ఎస్‌కె ఘపూర్, ఎస్‌కె జిలానీ,ఎ మాదవ్,ల ద్వారా ఇత్తడి రమణయ్యకు అందజేశారు. అడిగిన వెంటనే చర్చి నిర్మాణానికి నగదు అందచేసిన గుంటుపల్లి మాలకొండయ్య చౌదరికి చర్చి నిర్మాణ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కైలాసం ఆధ్వర్యంలో మావులూరు జన్మదిన సంబరాలు



**ఇందుకూరుపేట, జూలై 12, ప్రభాతవార్త :** స్థానిక వైకాపా నేత కైలాసం శ్రీనివాసులురెడ్డి ఆలయ మిత్ర బృందం ఆధ్వర్యంలో బుధవారం ఇందుకూరుపేట వైసీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందుకూరుపేట మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అందరితో స్నేహశీలిగా ఉంటూ ప్రజాభిమానం పొందిన మావులూరు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని దైవం వారికి అన్ని విధాల తోడు నీడగా ఉండాలన్నారు. కైలాసం శ్రీనివాసులురెడ్డి మావులూరుకు అత్యంత విధేయులు కావడం విశేషం.

## ప్రముఖ సినీహీరో సుమన్‌ను కలసిన అభిమానులు



**నెల్లూరుటౌన్,జులై12,ప్రభాతవార్త:** ప్రముఖసినీహీరో సుమన్‌ను బుధవారం నెల్లూరులో సుమన్ ఆలిండియా అభిమానసంఘం అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రషీద్ మ హిళా విభాగం అధ్యక్షురాలు కమర్తాజ్ సంయుక్త ఆధ్వ ర్యంలో పెద్దసంఖ్యలో అభిమానులు కలసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఆయనకు శాలు వాలు కప్పి పూలగుత్తులు అందించి ఘనంగ సన్మా నించారు.బుధవారం నెల్లూరు నగరంలోని కోటమిట్ట వి.బి.ఎస్ పంక్షన్‌హాలులో జరిగిన ఓకార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈకార్యక్రమంలో సుమన్ అభి మానసంఘం రాష్ట్ర కోశాదికారి టి.వి సుబ్బారావు,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సురేంద్రబాబు,షేక్ అమీర్‌జాన్ కరాటే మహిళావిభాగం అభిమాన సంఘం వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2024లో జగన్‌కి మరో అవకాశం ఇవ్వండి



**ఉదయగిరి, జులై 12 ప్రభాతవార్త** ఉదయగిరిలోని నేలటూరు, సర్వరాబాద్, గ్రామాలలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. నేలటూరు గ్రామస్తులు ఆయనకు హారతులు పట్టి పూలు చల్లుతు బాణాసంచాతో ఘనంగా స్వాగతం పలికారు. గడగడపకు తిరుగుతు ప్రభుత్వ ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమఫలాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ఎన్నికలలో చెప్పిన హామీలే కాకుండా చెప్పని హామిలు కూడా నెరవేరస్తు ప్రజల మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకుంటు న్నారని అన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉండి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందనివారు సమస్యను నేరుగా తన దృష్టికి తీసుకొని రావచ్చునని ఆయన తెలిపారు. 2024 ఎన్నికలలో మరోకసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి బాస్కర్‌రెడ్డి, వైసిపి నాయకులు వీరారెడ్డి, కోటాలపల్లి రమణారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, ఇత్తడి రమణయ్య, గ్రామస్తులు సచివాలయ సిబ్బంది,అన్ని శాఖల అధికారులు, ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ ఎన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఆధార్‌కార్డు ప్రభుత్వ పథకాలకు తప్పనిసరి



**బిట్రగుంట, జులై 12 ప్రభాతవార్త** ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే ఆధార్‌కార్డు తప్పనిసరి అని గతంలో తీసుకున్న వారు కూడా ప్రస్తుత చిరునామాతో అప్‌డేట్ చేసుకోవాలని డిఎల్‌డివో కనకదుర్గాభవాని తెలిపారు. బోగోలు మండలం ఎస్వీపాళెం గిరిజన కాలనీని ఆమె సందర్శించారు. ఆధార్ సంఖ్య సంక్షేమ పథకాలతో ముడివుడి వుందని దాని యొక్క ఉపయోగం గురించి గిరిజనులకు ఆమె అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు. 13న జగనన్న సురక్ష కార్యక్రమం సచి వాలయంలో నిర్వహిస్తున్నందున లబ్దిదారులకు అవసరమైన 11 రకాల దృవీకరణ పత్రాలు ఎలాంటి రుసుము లేకుండా ప్రభుత్వం అందిస్తున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందాలన్నారు. ఈ విషయంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వార్డు వాలంటీర్లు పెద్దఎత్తున గ్రామాలలో చైతన్యం తేవాలని ఆమె సూచించారు. ఆమె వెంట ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణలు పాల్గొన్నారు.

## సాయి సేవకుల ద్వారా 600 మందికి భోజనం ప్యాకెట్లు పంపిణీ



**బిట్రగుంట, జులై 12 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్పలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థుల ప్రవేశం కొరకు కౌన్సిలింగ్ జరిగింది. అయితే సుదూర ప్రాంతాల నుండి విద్యార్థినులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఈ కౌన్సిలింగ్‌కు రావడంతో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అభ్యర్ధన మేరకు అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా శ్రీ షిర్డీ సాయిబాబా సేవకులు 600 మందికి భోజనం తయారు చేసి భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు భోజనం సదుపాయం కల్పించినందుకు శ్రీ షిర్డీ సాయిబాబా మందిర ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనంద్‌సాగర్‌కు, అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కాండ్ర యువనేస్తం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి




**బిట్రగుంట, జులై 12 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న 110 మంది విద్యార్థులకు ప్రతి రోజు కాండ్ర యువనేస్తం ద్వారా మధ్యాహ్నం పూట ఉచితంగా భోజనం వసతి కల్పించేందుకు కాండ్ర యువనేస్తం వ్యవస్థాపకులు కాండ్ర సతీష్‌నాయుడు అంగీకరించారని కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. ఈ కళాశాలకు బుధవారం కాండ్ర సతీష్‌నాయుడు విచ్చేసిన సందర్భంగా ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కళాశాలకు సుదూర ప్రాంతాల నుండి విద్యార్థిని, విద్యార్థులు విద్యనభ్యసించేందుకు వస్తుంటారని వీరిలో అధిక శాతం నిరుపేద కుటుంబాలకు చెందిన వారని వారికి మధ్యాహ్న భోజనం లేకపోవడంతో పస్తులు వుంటున్నట్లు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం 110 మంది విద్యార్థులు చదువుతున్నారని భోజన వసతి కల్పిస్తే మరో 20 మంది కళాశాలలో చేరేందుకు సిద్దంగా వున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన ఆయన విద్యా సంవత్సరం పూర్తయ్యేంత వరకు అందుకు అవసరమైన బియ్యం, తదితర సామాగ్రిని ఉచితంగా అందజేస్తానని తెలిపారు. సతీష్‌నాయుడు వెంట గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, యువనేస్తం సభ్యులు పీట్ల ప్రత్యూష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో సంయుక్త సేవా సంస్థ అన్నదాన కార్యక్రమాలు



**కావలి రూరల్, జులై 12 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కావలి పరిసర ప్రాంతాలైన శివరామసుబ్బయ్య కాలనీ, చెరువుకట్ట గిరిజన కాలనీలలో ముసునూరుకు చెందిన మనోజ్, మౌనిక దంపతుల కుమారుడు అశ్రత్‌రామ్‌రెడ్డి 5వ పుట్టిన రోజు సందర్భంగా వారి తాత రామ్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే కావలి పట్టణం అంబేద్కర్‌నగర్ నివాసులు గండూరి మాచర్ల సతీమణి స్వర్గీయ గండూరి విజయమ్మ రెండో వర్ధంతి సందర్భంగా కుమారుడు, కోడలు సురేష్, చారువాక, మనుమరాలు దియా ఇందిరా కావలి సమీపంలోని బుడమగుంట గిరిజన ప్రాంతంలో అన్నదానం నిర్వహించారు. మసునూరు నివాసులు న్యాయవాది పి.వి.శివప్రసాద్‌రెడ్డి తండ్రి స్వర్గీయ పుల్లా రమణారెడ్డి జయంతి సందర్భంగా కావలి రూరల్ మండలం సర్వాయపాళెంలోని నిరుపేదలకు భోజన ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదల ఆకలి తీర్చిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## హ్యాపీ సేవా సంస్థ సహకారంతో అంగన్‌వాడీ పాఠశాలకు కుక్కర్ బహుకరణ



**కావలి రూరల్, జులై 12 ప్రభాతవార్త** హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి 16వ వార్డులోని బాలకృష్ణారెడ్డినగర్ అంగన్‌వాడీ పాఠశాలకు బుధవారం కుక్కర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా మాట్లాడుతూ పట్టణంలో మారుమూల ప్రాంతమైన బాలకృష్ణారెడ్డినగర్‌లోని అంగన్‌వాడీ పాఠశాలకు నిరుపేద పిల్లలు వస్తున్నందున ఈ పాఠశాలకు మెరుగైన వసతులు కల్పించాలని కోరారు. దాత పడకండ్ల నాగమణి ఎటువంటి ఆర్భాటాలకు వెళ్ళకుంగా తన పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థుల భోజనానికి కావాల్సిన కుక్కర్‌ని అందించినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, హ్యాపీ సేవా సంస్థ ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్, సలహాదారులు చేవూరు ప్రభయ్య, సభ్యులు షేక్ షఫి, షేక్ చాంద్‌బాషా, క్రాంతి, అంగన్‌వాడీ టీచర్ వి.కామేశ్వరమ్మ, ఆయా ఆర్.సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పశు గ్రామ వారోత్సవాలు



**కోవూరు జూలై 12 ప్రభాతవార్త :** కోవూరు లోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో పశుగ్రామ వారోత్సవాల సందర్భంగా పాడి రైతులకు పశు సంవర్ధక శాఖ సహాయకులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో దీనికి సంబంధించి బుధవారం ఆయన ముత్తుకూరు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. నిర్మలతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశు గ్రాసాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని పాల ఉత్పత్తిని పెంచేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఈ సదస్సులో అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పాడి పశువులకు సంబంధించి టీఎంఆర్ కూడా సబినసడీ ధరతో పాడి రైతులకు అందజేయడం జరుగుతుందని, దీనిపై కూడా వారు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకునేందుకే ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, కొడవలూరు, బుచ్చి, ఇందుకూరుపేటకు సంబంధించి ఆదర్శ పాడి రైతులు, పశు వైద్యులు, పశు సహాయకులు ఈ సదస్సులో పాల్గొంటారన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



**కోవూరు జూలై 12 ప్రభాతవార్త :** సమాజాభివృద్ధిలో చదువే కీలకమని, దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు తమ బిడ్డలను పనులకు పంపకుండా చదివించాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలోని నార్తు పల్లిపాలెం, చెంచమ్మతోపు, విఘ్నేశ్వరపురం కాలనీ ప్రాంతాల్లో బడి ఈడు కలిగి బడికి వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆనడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని, దీనికి తోడు విద్యార్థులకు విద్యకు సంబంధించిన పుస్తకాలు ఉచితంగా అందజేయడమే కాకుండా నాణ్యమైన పౌష్టికాహారం కూడా అందజేయడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ శ్రీనివాసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్



**కోవూరు జూలై 12 ప్రభాతవార్త :** కోవూరు మండలం వెంకటేశ్వరపురం ప్రాంతం నుంచి ఎటువంటి అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నరహరి ఆధ్వర్యంలో దాడులు చేసి సీజ్ చేశారు. సీజ్ చేసిన రెండు ట్రాక్టర్లను కేసు నమోదు చేసి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఇసుక అక్రమ రవాణా చేస్తునన రెండు ట్రాక్టర్లకు ఎటువంటి అనుమతులుగానీ, సంబంధిత పత్రాలు కూడా లేవన్నారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్సై శ్రీనివాస్ , సిబ్బంది ఉన్నారు.

## నేడు జగనన్న సురక్ష




**కోవూరు జూలై 12 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల కన్వీనర్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. మండలంలోని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జూలై 12 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ సేవలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షుడు రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తమ బ్యాంక్‌లో డిపాజిట్లపై 7.5 శాతం వడ్డీని సీనియర్ సిటిజన్లకు 8 శాతం వడ్డీని అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా బంగారు ఆభరణాలపై వాణిజ్య బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకి రుణాలు కూడా అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ సొసైటీ ప్రాంగణంలో ఉన్న బ్యాంక్‌లో లాకర్ సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సేవలు కూడా రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా గృహాలపై కూడా రుణ సౌకర్యం కల్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని సొసైటీ పరిధిలోని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు గుణ్ణం జనార్ధన్, అంబటి ప్రసాద్‌లు ఉన్నారు.

## మానసిక వికలాంగులకు బ్యాగుల పంపిణి



**నెల్లూరు జూలై 12, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖలో ఉన్న మాగుంట సుబ్బరామిరెడ్డి స్పాస్టిక్ సెంటర్లో హిందూ ధార్మిక వేద పరిరక్షణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం 100 మంది మానసిక వికలాంగ విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ట్రస్టు చైర్మన్ బి రవిశర్మ, కార్యదర్శి బి మాధవశర్మ, జె మహేష్‌శర్మ, సభ్యుడు ఎం కార్తీక్, కోశాధికారి ఎం వంశీకృష్ణ, సభ్యుడు రామకృష్ణశర్మ, క్రాంతి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో మహిళమృతి

**వరికుంటపాడు, జులై12, ప్రభాతవార్త:** ఇంటిబైట బట్టలువుతికి ఆరవేస్తున్న సందర్భంలో విద్యుత్‌షాక్‌కు గురై మహిళ అక్కడికక్కడే మృత్యవాతపడిన సంఘటనబుదవారం ఉదయం మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్తానికులు తెలిపిన వివరాలమేరకు గ్రామ ఎస్.సి కాలనీకి చెందిన వడ్డి లక్ష్మి(36) అనే మహిళ ఇంటివద్దనే దుస్తులు ఉతికి ఆరవేసే సందర్భంలో బాత్‌రూమ్‌కు వేసివున్న విద్యుత్‌వైరు తగిలి షాక్‌కు గురైంది. ఆవైరేతెగి చేతికి చుట్టుకోవడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి భర్త ఇద్దరు చిన్నారులు వున్నారు. మృతురాలికి ప్రభుత్వంనుండి వై.ఎస్.ఆర్ భీమా పదకం వర్తించక పోవడంతో ఆకుంటుంబంవీదిన పడినట్లైంది. ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీవాసులు కోరుచున్నారు.

## యువగళం యాత్రకు తరలిన టి.డి.పి శ్రేణులు



**వరికుంటపాడు, జులై12, ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం యాత్ర ఉదయగిరి నియోజకవర్గంలో సాగుతుండడంతో వరికుంటపాడు మండల టి.డి.పి అధ్య క్షుడు చంద్ర మధుసూదన్‌రావు, పామూరుపల్లి సర్పంచ్ తెల్లగొర్ల సుశీల, వెంకటయ్య దంపతుల ఆద్వర్యంలో పార్టీ శ్రేణులు అత్యదిక సంఖ్యలో తరలివెళ్ళారు. అలాగే వరికుంటపాడు పంచాయతీపరిధిలో మండల ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్‌యాదవ్ నేతృత్వంలో ప్రత్యేక వాహనాలలో హంగామా చేస్తూ తరలారు. నార్తుకొండాయపాళెం పంచాయతీనుండి తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జె లక్ష్మీనారాయణ నేతృత్వంలో 100మంది నేతలు, కార్యకర్తలు పాదయాత్రకు తరలివెళ్ళారు. 2024లో తెలుగుదేశంపార్టీని అదికారంలోకి తీసుకురావడంకోసం నారా లోకేష్ యువగళం యాత్రను చేపట్టి 155వరోజు ఉదయగిరి నియోజకవర్గంలో కొనసాగుతుందని టి.డి.పినేత తెల్లగొర్ల వెంకటయ్య తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో బొల్లినేని రామారావును అత్యంత మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషిచేస్తున్నాడని మండల అధ్యక్షుడు చంద్ర మధుసూదన్‌రావు అన్నారు. ఈయాత్ర నియోజక వర్గంలో కొనసాగుతుండడంతో మండలం లో ఏగ్రమాంలో చూసిన, ఏనోట విన్నా తెలుగుదేశంపార్టీ నారా లోకేష్ పేరును చర్చించుకోవడం కనిపిస్తుంది.

## ఎం.పి.డి.ఒ కార్యాలయ ఎ.ఒగా వేణుగోపాలరావు



**వరికుంటపాడు, జులై12, ప్రభాతవార్త:** గత మూడు సంవత్సరాలుగ ఇన్‌చార్జ్ పాలనలో కొనసాగుతున్న ఎం.పి.డి.ఒ కార్యాలయ పరిపాలనాదికారి పోస్టుకు మోక్షంకలిగి నూతన ఎ.ఒగా వేణుగోపాలరావు బుధవారం కార్యాలయంలో భాద్యతలు స్వీకరించారు. ఈయన చేజర్లమండలంలో సీనియర్ సహాయకులుగ పనిచేస్తుపదోన్నతిపై వరికుంటపాడుకు బదిలీపైవచ్చి భాద్యతలు స్వీకరించాడు.

## శ్రీచైతన్యస్కూల్‌లో " హరితభారత్ "



**పొదలకూరు జులై 12 ప్రభాతవార్త** పొదలకూరు లోని శ్రీచైతన్యస్కూల్‌లో " హరితబారత్ " కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రీన్ ఎర్త్-కూల్ ఎర్త్-సేవ్ ఎర్త్ నినాదంతో అనేక రకాల మొక్కలను సేకరించి స్కూల్ ప్రాంగణంలో నాటడం జరిగింది. ఈకార్యక్రమంలో విద్యార్థులందరు పాల్గొని ఎంతో ఉత్సహంతో మొక్కలను తీసుకొని వచ్చి నాటడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా అగ్రికల్చర్ రిసోర్చ్ స్టేషన్ హెడ్, అగ్రికల్చర్ పాలిటిక్నికి ప్రిన్సిఫల్ వెంకటేశ్వర్లు పాల్గొని మొక్కలు ఆధారమైన ఆక్సిజన్ ఇస్తాయని వివరించి చెట్లు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రిన్సిఫల్ మహేష్ మాట్లాడుతు అన్ని జీవుల మనుగడకు చెట్లు ముఖ్యమైన వనురులు మరియు పర్యావరణ సమత్యులతనకు చెట్టు ప్రధానమైనవని అందువల్ల ప్రతి ఒక్కరు చెట్లు నాటి ఇతరులను కూడా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్యస్కూల్ నెల్లూరు ఎజిఎం ఎన్ శ్రీకాంత్, ఆర్ఐ శ్రీనివాస్, వినయ్, వైస్ ప్రిన్సిఫల్ హరిష్, డికె శ్రీకాంత్, ప్రైమరీ ఇన్‌చార్జి సుజాత, రమ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 2024లో టిడిపి అధికారం చేపట్టడం ఖాయం



**సీతారామపురం జులై 12 ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 154 రోజు ఉదయగిరి నియోజకవర్గంలోని కొండాపురంలో జరుగుతున్న సందర్భంగా బుధవారం నిర్వహించిన భారి బహిరంగసభకు సీతారామపురం మండలం నుండి టిడిపి సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాసులు ఆద్వర్యంలో టిడిపి శ్రేణులు బారీగా తరలివెళ్లారు. సుమారు 50 వాహనాలలో 5 వందల మంది టిడిపి కార్యకర్తలు నాయకులు వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు చింతల శ్రీనివాసులు మాట్లాడుతు యువగళం పాదయాత్ర 2 వేల కిలోమీటర్లు మైలురాయి ఉదయగిరి నియోజవర్గంలో రావడం సంతోషకరమని అన్నారు. క్షేత్రస్దాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటు వారికి భరోసా ఇస్తు రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ అండగా ఉంటు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తాను ప్రతేక్ష ంగా చేసిన ప్రతి సమస్యను లోకేష్ పరిష్కరిస్తారని అన్నారు. 2024లో టిడిపి అధికారం చేపట్టడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కేవలం అభివృద్దిని విస్మరించి అప్పులు చేసి రాష్ట్రాని అమ్ముకుంటు బటన్‌లు నొక్కే పనులు మాత్రమే చేస్తున్నారని ఆయన విమర్శిం చా రు. రాబోయే టిడిపి ప్రభుత్వం హయాంలో ముందుగా అభివృద్ధి చేసి తరువాత సంక్షేమపధకాలను అమలు చేస్తామని లోకేష్ చెప్పడం నాయకత్వ లక్ష్యణాలను తెలియజేస్తుందని అన్నారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ కప్పా ప్రబాకర్‌రాజు మాట్లాడుతు మండల టిడిపిలో సీనియర్ ,జూనియర్ అనే తారతమ్యాలు లేవని అందరం కలిసి కట్టుగా పనిచేస్తు సీనియర్‌ల సలహాలు తీసుకుంటు ఏ ఎన్నికలు వచ్చిన టిడిపి గెలుపే ద్యేయంగా పనిచేస్తామని అన్నారు. తమ మద్య ఎటువంటి విభేదాలు లేవని ఆయన పేర్కొన్నారు మండల టిడిపి సీనియర్‌నాయకులు వెంకటేశ్వర్లురెడ్డి, చెన్నకేశవులు, వెంకటేశ్వర్లు, జాషువా, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యలకు పరిష్కారం చూపండి



**పొదలకూరు జులై 12 ప్రభాతవార్త** మండలంలో నెలకొన్న పెండింగ్ భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని ఎంఆర్‌పిఎస్ మాజీ జిల్లా ప్రదానకార్యదర్శి చిదదల శ్రీనివాస్‌మాదిగ పొదలకూరు తహసిల్దారు వీర వసంతరావుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బుధవారం రెవిన్యూ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా తహసిల్దారును కలిశారు. స్పందించిన తహసిల్దారు పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్‌నాయకులు వంగపాటి నూనియామాదిగ, చిదదల వెంకటసుబ్బయ్యమాదిగ, చిదిదల వెంకటరమణయ్యమాదిగ పసుమర్తి ఏడుకొండల మాదిగ చిదదల మస్తాయ్యమాదిగ, చిదదల ఏడుకొండల మాదిగ, చిదదల మనోహర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌బాబుపై పిచ్చిపిచ్చిగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం



**కావలి, జులై 12 ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక పిచిపిచ్చిగా మాట్లాడుతూ విమర్శలు చేస్తే తోలుతీస్తానని కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వైసిపి నేతలకు హెచ్చరికలు చేశారు. కావలి టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లోకేష్ పాదయాత్రకు జనం లేరంటూ వైసిపి అసత్య ప్రచారం చేయడం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. జనం లేరని సోషల్ మీడియాలో రాసినోళ్ళకు, మాట్లాడినోళ్లకు కళ్లు వున్నాయంటూ మాలేపాటి దుయ్యబట్టారు. ఇకనైనా వైసిపి నాయకులు ఇటువంటి దిగజారుడు ప్రచారాలకు స్వస్తి చెప్పి కావలి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని కావలిఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి హితవు పలికారు. కావలి నియోజకవర్గంలో యువగళం పాదయాత్రకు అడుగడుగునా జనం నీరాజనం పట్టారన్నారు. పోటీలు పడుతూ స్వాగత సత్కారాలు చేశారన్నారు. ఈ నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్ర విజయ వంత మైందన్నారు. పాదయాత్ర విజయవంతానికి పాటుపడిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరు పేరున ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. నారా లోకేష్ కావలి నియోజకవర్గంలో అడుగుపెట్టడంతో తెలుగుదేశం పార్టీకి కనీవినీ ఎరుగుని రీతిలో మంచి మైలేజ్ వచ్చిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి రాష్ట్ర నేత మొగిలి కల్లయ్య, టిడిపి రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షులు సీనియర్ నేత బొట్లగుంట శ్రీహరినాయుడు, మైనార్టీ నాయకుడు ఇట్టు, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 12, ప్రభాతవార్త** నిర్దేశించబడిన ఉద్యోగ విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ డేటా ఎంట్రీ ఆపరేటర్‌లను కమీషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం డేటా ఎంట్రీ ఆపరేటర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏపీజే అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. సమావేశానికి ఆలస్యంగా వచ్చిన 18మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు. ఏపీ సేవా పోర్టల్, జగనన్నకు చెబుదాం, స్పందన, కమాండ్ కంట్రోల్ విభాగాల నిర్వహణ వంటి విధులను క్రమం తప్పకుండా నిర్వహించాల్సి ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధుల నిర్వహణలో ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కమీషనర్ సిబ్బందికి సూచించారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేత



**అల్లూరు, జులై 12 ప్రభాతవార్త** అల్లూరు షిర్డీ సాయిబాబా మందిరం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ తిమ్మిరెడ్డి సురేష్ కుమార్‌రెడ్డి సహకారంతో ట్రస్ట్ బోర్డు సభ్యులు అల్లూరు రామకృష్ణ విద్యాసంస్థలలో, ఎఫ్‌బిసియుపి స్కూలు, నార్తుఆమలూరు గొల్లపాళెం బాలల ఆశ్రమంలో 1200 మంది విద్యార్థులకు విద్యా సంవత్సరానికి సరిపడా పెన్నుల బాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు నిర్వాహకులు ఎడబాక వెంకటశేషాద్రి, మేడా వెంకట రమణారెడ్డి, కుండా వెంకట కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కారుమంచి కార్తీక శర్మ, చేవూరు సుబ్రమణ్యం, బండి జస్వంత్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకేష్‌కి దమ్ముంటే తనపై పోటీ చేస్తే
## తన ప్రతాపం ఏమిటో తెలుస్తోంది




**కావలి, జులై 12 ప్రభాతవార్త** టిడిపి నాయకుడు నారా లోకేష్ మగాడైతే దమ్ముంటే కావలిలో తనపై పోటీ చేస్తే తన ప్రతాపం ఏమిటో చూపిస్తానని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హెచ్చరికలు చేశారు. మీసాలు తిప్పుతూ హెచ్చరికల సవాళ్లతో నారా లోకేష్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తనదైన శైలిలో హెచ్చరికలు చేస్తూ మాట్లాడారు. నారా లోకేష్ వ్యాఖ్యల్ని తీవ్రస్థాయిలో ఖండించారు. లోకేష్ కావలిలో తనపై పోటీ చేస్తే 50 వేల మెజార్టీతో గెలుస్తానని ప్రతాప్‌రెడ్డి మీసం మెలేస్తూ సవాల్ చేశారు. కావలిలో జరిగిన బహిరంగ సభలో తన ఫ్లెక్స్‌ను పదేపదే చూపిస్తూ అనకొండగా పేరు పెట్టారన్నారు. ఆయనకు నేను బజ్జీల బుజ్జి కొండగా నామకరణం చేస్తున్నానన్నారు. తన వైసిపి సోషల్ మీడియా నీ తాట తీస్తుందని హెచ్చరించారు. లోకేష్ తల్లి, తండ్రి తపన, ఆరాటం పడుతున్నారన్నారు. చంద్రబాబుకు వయసు అయిపోయందని కుమారుడిని సియం చేయాలని తెగ ఆరాటపడుతున్నాడన్నారు. ఎక్కడ జూనియర్ ఎన్టీఆర్ రంగ ప్రవేశం చేసి నారా లోకేష్‌ని ఎత్తిపాడేస్తాడని చంద్రబాబు దంపతులు భయపడుతున్నారన్నారు. 2019 ఎన్నికలలో మంగళగిరిలో ప్రజలు తిరస్కరించి లోకేష్‌ను ఓడించారన్నారు. దొడ్డిదోవన ఎమ్మెల్సీ పదవితో మంత్రిగా వెలగబెట్టాడన్నారు. లోకేష్ యువగళమో...ఏ గళమో తెలియదు కానీ పాదయాత్రలో మాత్రం జనాలు లేరన్నారు. ఆయన ప్రసంగం ప్రజల్ని ఆకట్టుకోలేదన్నారు. తనను ల్యాండ్, గ్రావెల్,ఇసుక మాఫియా అంటూ లోకేష్ తనపై నిందలు వేశారన్నారు. ఈ సభలో ఒక పక్క నిల్చున్న సుబ్బానాయుడు గ్రావెల్ మాఫియా అని ఎమ్మెల్యే అన్నారు. మరో వైపు నిలబడ్డ ఆయన కంకర మాఫియా అన్నారు. ఈ సభలో వున్న ఇంకొక ఆయన ఆల్‌రౌండ్ మాఫియా అని ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి విరుచుకుపడ్డారు. తన కుటుంబం, తాను ఏమిటో కావలి నియోజకవర్గ ప్రజలకు తెలుసునన్నారు. పేదరికం నుంచి బెంగుళూరకు వెళ్లానన్నారు. నీతి నిజాయితీలతో కష్టపడి డబ్బు సంపాదించానన్నారు. సంపాదించిన డబ్బులో కొంత కావలిలో ఖర్చు పెట్టి విద్యాలయాలు కట్టించానన్నారు. కళ్యాణమండపాలు ఏర్పాటు చేశానన్నారు. మాఫియాగాళ్లను పక్కన పెట్టుకొని తనను మాఫియా అనడం బాధ్యతారాహిత్యమన్నారు. లోకేష్‌కు దమ్ము, ధైర్యం వుంటే కావలిలో పోటీ చేస్తే తన ప్రతాపమేమిటో చూపిస్తానని కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి హెచ్చరికలతో కూడిన సవాళ్లు విసిరారు. గత టిడిపి పాలనలో తాను ప్రతిపక్ష ఎమ్మెల్యేగా తుమ్మలపెంట బహిరంగ సభలో నారా లోకేష్ పాల్గొన్నారన్నారు. ఆ సభలో తాను తుమ్మలపెంట రోడ్డు దుస్థితిని, రైల్వే ఓవర్ బ్రిడ్జి పరిస్థితిని తెలియజేసి నిదులు ఇచ్చి పూర్తి చేయాలని కోరడం జరిగిందన్నారు. ఆయన మంత్రిగా వుంటూనే ఏమి చేయలేక నేడు విమర్శలు చేయడం హ్యాస్యాస్పదంగా వుందన్నారు. శిలాఫలకాలు ఎవరు వేసారో అందరికి తెలుసునన్నారు. పదేపదే నా ఫోటో చూపించడం వల్ల తాను అందగాడినని నారా లోకేష్ చెప్పకనే చెప్పారన్నారు. ఈ సమావేశంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కుందుర్తి శీనయ్య, వీరరఘుయాదవ్, కనమర్లపూడి వెంకట నారాయణ, జంపాని రాఘవులు, వైసిపి నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పదేపదే లోకేష్‌ను బజ్జీల బుజ్జికొండ అంటూ సంభోదించడంతో కార్యకర్తలు చప్పట్లు కొట్టారు.

## వాలంటీర్లకి పవన్‌కళ్యాణ్ వెంటనే క్షమాపణ చెప్పాలి



**ముత్తుకూరు, జులై 12 ప్రభాతవార్త** విపత్కర పరిస్థితుల్లో ముందుండి ప్రజాసేవ చేస్తున్న వాలంటీర్లను జగనన్న సంక్షేమ పరిపాలనలో సైనికుల్లా నిస్వార్థ సేవలందిస్తున్న వాలంటీర్లను అమర్యాదగా మాట్లాడిన పవన్‌కళ్యాణ్ వెంటనే వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని మండల ఎంపిడివో కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్‌వరకు ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించి పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశా రు. అక్కడి నుండి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎస్సై శివకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో సూర్యుడు ఉదయించకు ముందే ప్రతి గడపకు సంక్షేమ పథకాలు, పెన్షన్లు అందిస్తూ ఎప్పుడూ ఎక్కువ సేవ చేయాలన్న దృడసంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్నారు. నిరుద్యోగులుగా ఉన్న మమ్మల్ని వాలంటీర్ వ్యవస్థ కల్పించి మా జీవితాల్లో వెలుగునింపిన సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి కరోనా ఉన్న ఇంట్లోకి కూడా ధైర్యంగా వెళ్లి సేవ చేసిన రోజులు ఉన్నాయని వారు అన్నారు. వారికి ఇవేవి గుర్తులేవా అని ప్రశ్నించారు. ఆంధ్రరాష్ట్రాన్నిఅన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలు వాలంటీర్ వ్యవస్థను అభినందించి వారి రాష్ట్రాల్లో కూడా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునేందుకు సమాయుక్తం అవుతున్నాయన్నారు. కనీస అవగాహన లేని ఈ అజ్ఞాని జనసేనని ఎలా ముందుకు తీసుకుని వెళ్తారో ఆయన విజ్ఞప్తికే వదిలేస్తున్నామన్నారు. సినిమాలు తీసుకునే ఆయనకి రాజకీయాలు ఎందుకని ఎద్దేవే చేశారు. మాగాలా బయటకు వచ్చి కష్టపడితే అప్పుడు ఆయనకు తెలుస్తుం దన్నారు. ఏసీ కారుల్లో తిరగడం కాదని వారు అన్నారు. గతంలో ఒక్క సీటు కూడా గెలవని ఈయన ఆంధ్ర రాష్ట్రాన్ని ఏమి ఉద్ధరిస్తారని అన్నారు. ఈ సారి ఎలక్షన్లో అసెంబ్లీ గేటు దగ్గరకు కూడా వచ్చే అవకాశం లేకుండా వాలంటీర్లు అందరూ కలసికట్టుగా వచ్చే ఎన్నికల్లో బుద్ధిపవన్‌కళ్యాణ్‌కు బుద్ధిచెబుతామ న్నారు. ఇప్పటికైనా తక్షణమే వాలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పా తమ తప్పును సరిదిద్దుకోవాలని హితవు పలికారు. లేని పక్షంలో ఆయన ఇంటిని కూడా ముట్టడిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. వీరితోపాటు సచివాలయ కన్వీనర్లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలి



**సైదాపురం జులై 12 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం రైతుల అబివృద్ధి కొరకు ప్రవేశపెడుతున్న పథకాలపై వ్యవసాయశాఖ సహాయకులు అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ ఏడిఏ ఎన్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని లింగసముద్రం, లింగనపాళెం, చాగణం రాజుపాళెం, గ్రామ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరుపట్టికలను రైతులకు సంబందించి పలు రికార్డులు తనీకి చేశారు. అనంతరం వారు మాట్లాడుతు గ్రామాలలోని అగ్రికల్చర్, హార్టికల్చర్ సహాకులు రైతులకు అందుబాటులో ఉంటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి వారికి లబ్ది చేకూరేలా విధులు నిర్వహించాలనితెలిపారు. ఎవ్వరైనా విధులలో నిర్లక్ష్యం వహిస్తే వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కౌలురైతుల పంటసాగు దారుల హక్కుపత్రం కార్డులు రైతులు కచ్చితంగా పొందాలని తెలిపారు. ఆయనవెంట మండలవ్యవసాయశాఖ అధికారిణి హైమావతి, అగ్రికల్చర్, హార్టికల్చర్ సహాయకులున్నారు.

## నారాయణ ఐఏఎస్ అకాడమిలో ఇంటర్ పేస్ కార్యక్రమం




**నెల్లూరు, జులై12 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక నారాయణ ఐఏఎస్ అకాడమిలో విద్యార్థులకు బుధవారం ఇంటర్ పేస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా 2021 బ్యాచ్ ఐపిఎస్ అధికారిణి మినీ శుక్ల పాల్గొని విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు దృడసంకల్పంతో ప్రణాళికా బద్దంగా చదవగలిగితే సివిల్ సర్వీసెస్ నందు ఖచ్చితంగా విజయం సాధించ్చున్నారు. ఇందుకు తన జీవితమే ప్రత్యక్ష్యనిద్శనమన్నారు. ప్రతి ఒక్కరు తమ ప్రిపరేషన్‌ను ఇంటర్మీడియట్ నుండి ఆర్ట్స్ గ్రూపు ఎంపిక చేసుకుని మెదలు పెట్టగలిగితే తప్పక విజయం వరిస్తుందన్నారు. సివిల్ సర్వీసెస్, అన్నీ పోటీ పరీక్షల్లో ఆర్ట్స్ సబ్జెక్స్ అధికశాతం సిలబస్ కలిగి ఉంటాయని తెలిపారు. ప్రతి విద్యార్థి అకడమిక్స్‌తోపాటూ బృంద చర్చలు, డిబేట్స్, సెమినార్స్, యందు పాల్గొనటం ద్వారా వారలో విషయపరిజ్ఞానం పెరుగుతుందన్నారు. కాన్సిడెంట్ లెవెల్స్ పెరగటంతో మౌఖిక పరీక్షలను సులభంగా ఎదుర్కొనవచ్చున్నారు. అనంతరం నారాయణ విద్యాసంస్థల ఏజిఎం వేమిరెడ్డి విజయబాస్కర్‌రెడ్డి మాట్లాడుతు తమ అకాడమిని శుక్లా సందర్శంటం సంతోషదాయకమన్నారు. భవిష్యత్‌లో అందరూ ఈమెను స్పూర్తిగా తీసుకుని రాణించాలని కోరారు. ఈకార్యక్రమంలో డిజిఎం మహేష్, ఎజిఎం డాక్టర్ తుమ్మల సుధీర్, ప్రిన్సిపాల్స్ డాక్టర్ కే.సరోజాదేవి, సతీష్‌కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోపూరులో గడపగడపకు మన ప్రభుత్వం



**అల్లూరు, జులై 12 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని మోపూరులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందజేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, మధురెడ్డి, నిమ్మల భాస్కర్, ఉస్మాన్ షరీఫ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్ను కుటుంబానికి యంఎల్ఏ ఆనం పరామర్శ



**రాపూరు, జూలై12ప్రభాతవార్త** రాపూరు సొసైటీ మాజీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర్ రెడ్డిని బుధవారం వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి పరమార్శించారు. చెన్ను బాస్కర రెడ్డి తండ్రి చెన్ను ఆదినారాయణ రెడ్డి(80), బుదవారం మృతి చెందాడు. దీంతో యంఎల్ఏ ఆనం రామనారాయణ రెడ్డి తానంచర్లలోని చెన్ను గార్డెన్స్‌కు చేరుకోని ఆదినారాయణ రెడ్డి బౌతిక కాయాన్ని దర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమార్శించారు.

## మసీదుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయండి



**రాపూరు, జూలై12ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని మసీదులకు, ఈద్గా అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కంపిటెంట్‌స్పెషల్ ఆపిసర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట వక్ఫ్‌బోర్డు అధికారి షేక్ షరీనాను తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, రాపూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు షేక్ ముక్తియార్ కోరారు. బుదవారం షాదీ మంజిల్ కమిటీ చైర్మన్‌షేక్ గౌస్‌ఫీర్, ఈద్గాకమిటీ ఛైర్మన్ పఠాన్ బాబులతో కలసి ఆయన ఆమెను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్బంగాఆయన రాపూరులోని మసీదుల అభివృద్ధికి, ఈద్గా అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి సహకరించాలని కోరారు. అలాగే ముస్లిం మైనారిటీ వక్‌బోర్డు ఆస్తులను సంరక్షించాలని కోరారు. ఈయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకుడు సయ్యద్ ఖాజామోహిద్దీన్ వున్నారు.

## సోసైటీ మాజీ ఆధ్యక్షునికి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పరామర్శ



**రాపూరు, జూలై12ప్రబాతవార్త** రాపూరు సొసైటీ మాజీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డిని బుధవారం తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, రాష్టకమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిపరమార్శించారు. బాస్కర రెడ్డి తండ్రి చెన్ను ఆదినారాయణ రెడ్డి బుధవారం మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్నరాంకుమార్ రెడ్డి, తానంచర్లలోని చెన్ను గార్డెన్స్‌కు చేరుకోని ఆదినారాయణ రెడ్డి బౌతిక కాయాన్ని దర్శించి నివాళులర్పించారు. అనంతరం బాస్కర రెడ్డితో పాటు, ఉదయగిరి నియోజకవర్గం వైసిపి పరిశీలకులు మెట్టుకూరు ధుంజయరెడ్డిని, పెంచలకోన దేవస్థానం ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డిని పరమార్శించారు. ఈయన వెంటనాయకులు పాపకన్ను మధుసూధన్ రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి, మన్నెం కిశోర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దందోలులక్ష్మీనారాయణ రెడ్డి, పలువురు యంపీటీసిలు, పలువురు సర్పంచ్‌లు, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు వున్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇస్తున్న జగన్‌ను అశీర్వదించండి



**ఏపూరు(రాపూరు), జూలై12ప్రభాతవార్త** రాష్టంలోని ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికలలో అశీర్వదించి తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, రాష్టకమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి కోరారు. బుదవారం రాపూరు మండలం గుండవోలు సచివాలయం పరిధిలోని ఏపూరులో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం ఆయన నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన గ్రామంలోని ప్రతి కుటుంబానికి వెల్లి జగనన్న ప్రభుత్వంలో అ కుటుంబానికి ఏ పథకం ద్వారా ఎంత మేర లబ్ధీ చేకూరింది అన్న విషయాలను కరపత్రాల ద్వారా వివరించారు. అందరికి జగనన్న అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. వారికి ఇంకా కావలసిన పథకలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. తోలిసారిగా గ్రామానికి వచ్చిన నేదురుమల్లికి గ్రామస్తులుఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు, మండల నాయకులు బత్తిన పట్టాబి రామి రెడ్డి, పాపకన్ను మదుసూధన్ రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, యం.గోపాల్ రెడ్డి, కె.సుబ్బారెడ్డి, పలువురు యంపీటీసిలు, సర్పంచ్‌లు, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, తహశిల్దార్ సుబాషిణి, యంపీడీఓ అప్పాజి, వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

## జాతీయ స్థాయి ప్రవేశ పరిక్షలలో రాపూరు విద్యార్థిని ప్రతిభ

**రాపూరు, జూలై12ప్రబాతవార్త** జాతీయ స్థాయిలో కేంద్ర సామాజిక న్యా యం, సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్‌మీ డియట్‌ప్రవేశ పరిక్షలలో రాపూరుకు చెందిన పచ్చిగళ్ల షైనీ 70వ ర్యాంకును సాధించారు. ఎటువంటి కోచింగ్ లేకుండానేరాపూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది 494 మార్కులు సాధించిన ఈ విద్యార్ధినీ, విద్యలోనేకాక జాతియ స్థాయి రగ్బీ ఆటలో సైతం పూణేలో ప్రతిభు కనపరిచింది. దీంతో పాటు ఈ నెల 8వ తారిఖున నూజివీ డుట్రిపుల్ ఐటిలో కూడా స్పోర్ట్స్ కోటాలో సీటు సాధించింది. రాపూరుకు చెందిన పేద విద్యార్దినీ జాతీయ స్థాయిలో సీటు సాదించడం పట్ల మండలంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినీని అభినందించారు.

